## క్లుప్తంగా

### దివ్యాంగులకు బస్‌పాస్‌ల అందజేత



బస్‌పాస్‌లను అందజేస్తున్న ఎండీ సాబేర్, శివరాజ్‌గౌడ్ తదితరులు

యాచారం: మండల పరిధిలో చింతపట్ల గ్రామంలోని మన ఊరు–మనబడి ఆధ్వర్యంలో దాదేమియా జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారంతో మంగళవారం 60 మంది దివ్యాంగులకు ఉచిత బస్ పాసులను అందజేశారు. ఈ సందర్భంగా దాదేమియా కుమారుడు రాష్ట్ర వ్యాయామ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ సాబేర్ మాట్లాడారు. గ్రామంలోని దివ్యాంగులకు తమ కుటుంబం ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. దివ్యాంగుల సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీం, హైదరాబాద్ ఆర్టీసీ డిపో–2 అధికారి శివరాజ్‌గౌడ్, గ్రామస్తులు ఇబ్రహీం, గొరిగే శ్రీశైలం, పెండ్యాల చంద్రయ్య, శ్రీను, నర్సింహ, రజ్వీ, అజయ్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

### డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపొద్దు

సీఐ జగదీశ్



ఇర్విన్ గ్రామంలో వాహనాలను తనిఖీ చేస్తున్న సీఐ జగదీశ్

మాడ్గుల: డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపొద్దని సీఐ జగదీశ్ పేర్కొన్నారు. మాడ్గుల మండలంలోని ఇర్విన్ ప్రధాన రహదారిపై మంగళవారం వాహనల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ జగదీశ్ మాట్లాడుతూ నిబంధనలు పాటించకుండా వాహనాలు నడపొద్దన్నారు. వాహన చోదకులు వాహన పత్రాలు తమ వెంట ఉంచుకోవాలని సీఐ సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

### రైతుల సంక్షేమమే లక్ష్యం

- సహకార సంఘం చైర్మన్ సత్తయ్య
- నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరణ



క్యాలండర్‌ను అవిష్కరిస్తున్న కొత్తకుర్మ సత్తయ్య, తదితరులు

తుర్కయంజాల్: రైతుల సంక్షేమమే లక్ష్యంగా సహకార సంఘాలు పనిచేస్తున్నాయని టెస్కాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్, తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య తెలిపారు. మంగళవారం తుర్కయంజాల్‌లోని సహకార సంఘం కార్యాలయంలో నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ చైర్మన్ వంగేటి లక్ష్మారెడ్డి, డైరెక్టర్లు సామ సంజీవరెడ్డి, కృష్ణారెడ్డి, లక్ష్మమ్మ, సీఈఓ వై రాందాసు తదితరులు పాల్గొన్నారు.

### బస్సులను పునరుద్ధరించాలి



డిపో మేనేజర్ వెంకటనర్సప్పకు వినతిపత్రం ఇస్తున్న ఐద్వా జిల్లా నేతలు

ఇబ్రహీంపట్నం: డివిజన్ పరిధిలో తగ్గించిన బస్సులను పునరుద్ధరించాలని మంగళవారం ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకటనర్సప్పకు ఐద్వా జిల్లా అధ్యక్షురాలు విజయ, కార్యదర్శి సుమలత వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోవిడ్ అనంతరం ఆర్టీసీ బస్సులను ఇబ్రహీంపట్నం డివిజన్ పరిధిలో ప్రభుత్వం తగ్గించిందని వాటిని పునరుద్ధరించి, ప్రయాణికులకు అనుకూలంగా బస్సుల సంఖ్య పెంచాలని కోరారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం మంచిదైనప్పటికీ మహిళల సంఖ్యకు అనుగుణంగా నడపాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరా, ఉమా, మున్నీలు పాల్గొన్నారు.

# యేసు సందేశం అందరికీ మార్గదర్శకం

- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి
- వేడుకలకు సిద్ధమైన చర్చిలు



ఆమనగల్లు: తలకొండపల్లి చర్చిలో కేక్ కట్‌చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు: ఏసుక్రీస్తు సందేశం అందరికీ మార్గదర్శకమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఏసుక్రీస్తు లోక రక్షకుడని సృష్టి కారణ భూతుడని ఆయన అభివర్ణించారు. తలకొండపల్లి మండల కేంద్రంలోని జెరుసలేం గార్పెల్ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమాధాన ఆత్మీయ సహవాస ఫాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల్ మండలాలకు చెందిన పాస్టర్లు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ వేడుకలలో భాగంగా ఎమ్మెల్యే కసిరెడ్డి కేకు కట్‌చేసి అందరికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు, పాటలు అందరినీ అలరించాయి. అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడారు. దయ, మానవత్వం తదితర అంశాలను ప్రబోధించిన ఏసుక్రీస్తు అందరికీ అనుసరణీయుడని ఆయన అన్నారు. శాంతి, కరుణ, మానవత్వంతో జన హృదయాలలో శాశ్వతంగా నిలిచిన వ్యక్తి ఏసు ప్రభువని కొనియాడారు. కల్వకుర్తి నియోజక వర్గ పరిధిలోని చర్చిల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మార్కెట్ చైర్మన్ యాట గీత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, మార్కెట్‌కమిటీ డైరెక్టర్లు అంజయ్యగుప్తా, వెంకట్‌రెడ్డి, అజీం, రాష్ట్ర కాంగ్రెస్ కిసాన్‌సెల్ కార్యదర్శి దోమ మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు అజీజ్, అంబాజీ, డిగ్రీ కృష్ణ, నర్సిరెడ్డి, రఘురాములు, రవీందర్‌యాదవ్, చెన్నకేశవులు, ఆరీఫ్, బోల్ల యాదగిరి, నర్సింహా, పాస్టర్లు వినయ్‌కుమార్, సృజన్‌కుమార్, ఆనంద్, జీవరత్నం, ఆశీర్వాదం, లక్ష్మణ్‌నాయక్, ఆరోగ్యరెడ్డి, సఫియాబేగం తదితరులు పాల్గొన్నారు.

**వేడుకలకు ముస్తాబు**

ఆమనగల్లు పట్టణంతో పాటు మండల పరిధిలోని ఆకుతోటపల్లి గ్రామంలో క్రిస్మస్ వేడుకల కోసం చర్చిలను ముస్తాబు చేశారు. ఆయా చర్చిలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. చర్చిలోపల వివిధ ఆకృతులలో క్రిస్మస్ ట్రీ లను ఏర్పాటు చేసి ముస్తాబు చేశారు. ఆమనగల్లు పట్టణంలోని ఎంబీ ఫిలడెల్ఫియా చర్చిని అందంగా అలంకరించారు.

**ఇబ్రహీంపట్నంలో..**

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నంలోని వివిధ చర్చిలు క్రిస్మస్ వేడుకలకు ముస్తాబయ్యాయి. మంచాల రోడ్డులోని మౌంట్ సీయోన్ గాస్పల్, ఇంద్రారెడ్డినగర్‌లోని హౌజ్ అఫ్ ప్రేయర్ చర్చిలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

**ఇబ్రహీంపట్నం రూరల్‌లో..**

ఇబ్రహీంపట్నం రూరల్: క్రిస్మస్ పండుగకు ఆదిబట్ల మున్సిపాలిటీలోని చర్చిలు ముస్తాబయ్యాయి. ఆదిబట్ల మున్సిపాలిటీలోని మరియపురం చర్చి, చింతపల్లిగూడ సమీపంలోని చర్చి విద్యుత్ కాంతులతో విరజిమ్ముతున్నాయి.



ఇబ్రహీంపట్నం: విద్యుత్ దీపాల అలంకరణతో హౌజ్ ఆఫ్ ప్రేయర్ చర్చి



ఆమనగల్లు: విద్యుత్ దీపాల అలంకరణతో ఫిలడెల్ఫియా చర్చి



ఇబ్రహీంపట్నం రూరల్: ఆదిబట్ల మరియపురం చర్చి

# వైద్య శిబిరానికి విశేష స్పందన



రోగులకు మందులు పంపిణీచేస్తున్న వెంకటేశ్‌గుప్తా, దశరథ్‌నాయక్

కడ్తాల్: మండల పరిధిలోని మైసిగండి గ్రామంలో ఉప్పల చారిటబుల్, రాధాకృష్ణ చారిటబుల్, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్, కామినేని ఆసుపత్రి వైద్యుల సహకారంతో మంగళవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరాన్ని జెడ్పీటీసీ మాజీ సభ్యులు దశరథ్ నాయక్‌తో కలిసి డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్ గుప్తా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామీణ ప్రజల సంక్షేమందృష్ట్యా నిర్వహిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం నిర్వహించిన వైద్య శిబిరంలో డాక్టర్ ఉప్పల అఖిల్ 200 మందికి వైద్య పరీక్షలు చేశారు. అవసరమున్న రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ సర్పంచ్‌లు తులసీరాం, హరిచంద్, పాండు నాయక్, సేవ్యానాయక్, రమేశ్, బీమ్లానాయక్, భాస్కర్, బిక్కు, మహేశ్‌గౌడ్, రాజు పాల్గొన్నారు.

# స్థలం కేటాయించాలని వినతి



ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వినతిపత్రం అందిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో రాజీవ్ చౌరస్తా వద్ద దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధి, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాల ఏర్పాటుకు స్థలం కేటాయించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు పోలెపల్లి శ్రీనివాస్‌రెడ్డి కోరారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్–శ్రీశైలం జాతీయ రహదారిపై ఉన్న రాజీవ్‌గాంధి, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలను రోడ్డు విస్తరణలో భాగంగా తొలగించి ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఓ వైపు తాత్కాలికంగా ఉంచారని ఆయన గుర్తు చేశారు. తొలగించిన రాజీవ్‌గాంధి, వైఎస్ విగ్రహాలను మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో రాజీవ్‌చౌరస్తా వద్ద ప్రతిష్ఠించడానికి స్థలం కేటాయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జగన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, పట్టణ అధ్యక్షుడు మానయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



కండువా కప్పి ఆహ్వానిస్తున్న భూపాల్

సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్

కడ్తాల్: రాష్ట్రంలో హమాలీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక రైసు మిల్లులకు చెందిన ఏఐటీయూసీ కార్మికులు, సీఐటీయూలో చేరారు. ఈ సందర్భంగా సీఐటీయూ ఏరియా కమిటీ కన్వీనర్ పెంటయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో భూపాల్, జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ కండువా కప్పి సీఐటీయూలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే హమాలీ కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఇంత వరకూ కార్మికులకు ఇచ్చిన హామీలను పరిష్కరించలేదన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి హమాలీ కార్మికుల సంక్షేమం కోసం, వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, 50 సంవత్సరాలు దాటిన కార్మికులకు రూ.5వేలు ఫించన్ అందించాలని డిమాండ్ చేశారు. కార్మికులు చనిపోతే రూ.50లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలని ప్రభుత్వాని కోరారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం మండల అధ్యక్షుడు వంపూగూడెం రమేశ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ప్రజా సంఘాల నాయకులు శివశంకర్, సీఐటీయూ జిల్లా నాయకులు బాలరాజు, పోచయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

### విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తా



నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయిస్తున్న ఏఈ నరేందర్

అబ్దుల్లాపూర్‌మెట్: అబ్దుల్లాపూర్‌మెట్ మండల కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాల్లో నెలకొంటున్న విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తామని ఏఈ నరేందర్ తెలిపారు. మండల కేంద్రం, బీసీకాలనీతో పాటు పలు కాలనీల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసి చాలా రోజులు గడుస్తున్నందునా విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఈ సమస్యను దృష్టిలో పెట్టుకుని నూతనంగా 9 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను మంగళవారం ఏర్పాటు చేయించినట్లు ఆయన తెలిపారు. విద్యుత్ వినియోగదారులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



కడ్తాల్: చెక్కు అందజేస్తున్న దశరథ్‌నాయక్



మాడ్గుల: చెక్కు పంపిణీ చేస్తున్న కిషన్ రెడ్డి

కడ్తాల్: మండల పరిధిలోని సలార్‌పూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్‌కు మంజూరైన సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు రూ.30 వేలు మంగళవారం అందజేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాధితుడికి జెడ్పీటీసీ మాజీ సభ్యుడు జర్పుల దశరథ్‌నాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీఎం రిలీఫ్‌ఫండ్ ఆపదలో పేదలకు వరమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హరిచంద్‌నాయక్, మాజీ ఎంపీటీసీ ప్రియా రమేశ్, సింగిల్‌విండో డైరెక్టర్ సేవ్యానాయక్, పాండు, శ్రీను, టిక్‌లాల్, శ్రీను, భీమన్ పాల్గొన్నారు.

మాడ్గుల: పేదలకు సీఎంఆర్ఎఫ్ వరమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి అన్నారు. మాడ్గుల మండల పరిధిలో కోల్కులపల్లి గ్రామనికి చెందిన సోమేశ్‌కు మంజూరైన రూ.24వేల చెక్కు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడారు. ప్రయివేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఖరీదైన వైద్యచికిత్స చేయించుకోలేని పేదలకు సీఎంఆర్ఎఫ్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సోమయ్య, చంద్రయ్య, దుర్గాప్రసాద్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

# గోరక్షక పాదయాత్రకు ఘన స్వాగతం



గోరక్షక మహా పాదయాత్రకు స్వాగతం పలుకుతున్న గురుస్వాములు

అబ్దుల్లాపూర్‌మెట్: గోవులను రక్షించాలన్న నినాదంతో గోరక్షక మహా పాదయాత్ర పేరుతో బాలక్రిష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో కాశీ నుంచి కన్యాకుమారి వరకు చేపట్టిన పాదయాత్ర మంగళవారం అబ్దుల్లాపూర్‌మెట్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా మండల కేంద్రంలో అయ్యప్ప గురుస్వాములు తొర్పునూరి ప్రవీణ్‌కుమార్‌గౌడ్, చెరుకు గోవింద్‌గౌడ్, బుర్ర మహేందర్‌గౌడ్, మారగోని శ్రీరాములుగౌడ్‌ల ఆధ్వర్యంలో స్థానిక అయ్యప్ప మాలధారణ వేసుకున్న స్వాములు ఘన స్వాగతం పలికి బాలక్రిష్ణ గురుస్వామిని ఘనంగా సత్కరించారు. అదే విధంగా బాటసింగారం గ్రామంలో మండల బీజేపీ అధ్యక్షుడు బండి గారి విష్ణుగౌడ్, బీజేపీ నాయకులు వడ్డేపల్లి పాపయ్య, బొడిగె గోవర్దన్, ఎంసీ యాదగిరి, బాలశివుడు, సుబ్రహ్మణ్య స్వామి, రవిచారి, గడ్డం అజయ్ గౌడ్, మోడపు విక్కీలు స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు.

### ఘనంగా అయ్యప్ప పడిపూజ



అయ్యప్పస్వామి పూజలో బీఆర్ఎస్ యువనేత మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: కర్ణంగూడ గ్రామం మంగళవారం అయ్యప్ప నామా స్మరణతో మారుమ్రోగింది. అయ్యప్పస్వామి మహా పడిపూజతో పాటు ఇరుముడి కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర యువ నేత మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, మాజీ ఎంపీపీ కృపేశ్, బీఆర్ఎస్ నాయకులు ఆకుల సురేశ్, చిలుక బుగ్గరాములు, నిట్టు జగదీశ్, భరత్‌రెడ్డి తోపాటు పలువురు నాయకులు, అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల వినూత్న నిరసన



ముగ్గులు వేసి నిరసన



కలెక్టరేట్ ఎదుట బుర్రకథ చెబుతున్న సమగ్ర ఉద్యోగులు

ఇబ్రహీంపట్నం రూరల్: సమగ్ర శిక్ష ఉద్యోగులు కలెక్టరేట్ ఎదుట మంగళవారం వినూత్న నిరసన ప్రదర్శించారు. సీఎం సారు స్పందించాలంటూ కలెక్టరేట్ రోడ్డుపై టీకప్పులు వేసి వేడుకున్నారు. బుర్రకథలు, కోలాటాలు, బతుకమ్మ పాటలతో నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు అజీజ్, ప్రధాన కార్యదర్శి సంపత్, జిల్లా నాయకులు సాయికుమార్, మహిళా నాయకురాలు శ్రీలత, పద్మ, భార్గవి, సుజాత, ఆల్‌వింగ్స్ సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

### కొనసాగుతున్న ఇళ్ల సర్వే



మేడిగడ్డలో సర్వే నమోదు చేస్తున్న అధికారులు

ఆమనగల్లు: మండల పరిధిలోని వివిధ గ్రామాలతో పాటు ఆమనగల్లు మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే కొనసాగుతుంది. ఆయా గ్రామాల్లో అధికారులు లబ్ధిదారులను కలిసి వివరాలు సేకరించి ప్రత్యేకయాప్‌లో నమోదు చేస్తున్నారు. గ్రామ కార్యదర్శి వెంకటయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు విజయ్‌రాథోడ్, హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షాను తక్షణమే బర్తరఫ్ చేయాలి



కొంగర కలాన్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నాయికులు

మాడ్గుల: అమిత్‌షాను తక్షణమే బర్తరఫ్ చేయాలని మాడ్గుల కాంగ్రెస్ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఏఐసీసీ పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లాలోని కొంగర కలాన్ వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బట్టు కిషన్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. సూదిని శ్రీనివాస్ రెడ్డి, మిద్దె రాములు, పల్లె జంగయ్య, యాదయ్య, సాయి రెడ్డి, ఆరోగ్య రెడ్డి, విష్ణునేత, జగన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



ఇబ్రహీంపట్నం: బీఆర్ఎస్ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న పాస్టర్లు, ఆ పార్టీ నేతలు



ఆమనగల్లు: పెద్దతండాలో కేక్ కట్‌చేస్తున్న మాజీ సర్పంచ్ సోన శ్రీనునాయక్



కడ్తాల్‌లో కేక్ కట్ చేస్తున్న శేషగిరిరావు, రమేశ్

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో కౌన్సిలర్ ఆకుల యాదగిరి ఆధ్వర్యంలో మంగళవారం క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని యేసయ్యను పాస్టర్లు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు మహేశ్, రమేశ్, సుకుమార్, టీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి రాజ్‌కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ భరత్‌కుమార్, కొంద్రు కుమార్, రమేశ్, సురేశ్, కరుణాకర్ పాల్గొన్నారు.

**సాంస్కృతిక కార్యక్రమాలు**

కిస్మస్ పర్వదినాన్ని స్వాగతం పలుకుతూ ఇబ్రహీంపట్నంలోని పలు చర్చిల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ప్రజలందరికీ ఏసు ఆశీస్సులుండాలని సిహెచ్. రాజు, పాస్టర్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు, పేర్కొన్నారు.

ఆమనగల్లు: రాంనుంతల గ్రామ పరిధిలోని పెద్ద తండాలో ఇమ్మానుయేల్ బైబిల్ చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కట్‌చేసి పంపిణీ చేశారు. అనంతరం పాస్టర్లు కేతావత్ శ్రీధర్‌నాయక్, భూక్యా లక్ష్మణ్‌నాయక్ ఏసు సందేశం వినిపించారు. మాజీ సర్పంచ్ సోన శ్రీను నాయక్, మాజీ ఎంపీటీసీ సరిత పంతునాయక్ తదితరులు పాల్గొన్నారు.

కడ్తాల్: మండల కేంద్రంలోని ఫార్చున్ బటర్‌ఫ్లై సీనియర్ సెకండరీ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకుడు శేషగిరిరావు, సహ వ్యవస్థాపకుడు రమేశ్ విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సంజీవ్‌నాంపల్లి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.